జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 19 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 5



# ఏన్కూర్ లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయన్న ఏఎస్పీ వసుంధర యాదవ్



**కల్లూరు, ఏప్రిల్ 18 : ప్రజా జ్యోతి** ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఏన్కూర్ సెంటర్ లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనలు పాటించని వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో

మిగతా 2 లో...



# ఏప్రిల్ 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వారం నిర్వహణ : సీఎస్ రామకృష్ణారావు

- సంక్షేమ విద్యా సంస్థల్లో సేవల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి
- విద్యార్థుల అభివృద్ధికి వారంతా ప్రత్యేక కార్యక్రమాలు
- హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల బలోపేతం
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణ లో భాగంగా చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలు పై జిల్లాల కలెక్టర్లులతో సమీక్షించిన సీఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ సీఎస్ కె.రామకృష్ణారావు హైదరాబాద్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమం అమలును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వారం పాటించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ,శిశు సంక్షేమ,ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క, ఖమ్మం జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.సంస్థాగత యంత్రాంగాలను బలోపేతం చేయడం, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సేవల పంపిణీని మెరుగుపరచడం,విద్యార్థుల భాగస్వామ్యం,సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ సంక్షేమ వారం లక్ష్యాలు.నిర్ణీత కార్యక్రమాలన్నింటిలో పకడ్బందీ ప్రణాళిక, చురుకైన పర్యవేక్షణ, విస్తృత భాగస్వామ్యం ఉండేలా చూడాలని సీఎస్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 20న అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో సమగ్ర వంటగది మరియు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడానికి అధికారులు సౌకర్యాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు.ఏప్రిల్ 21న సృజనాత్మకత మరియు మేధో వికాసాన్ని ప్రోత్సహించడానికి, సంక్షేమ విద్యార్థుల

మిగతా 2 లో...

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు... ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి ఏప్రిల్18(ప్రజా జ్యోతి )** అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, ప్రజలకు ఎండ నుండి ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలను మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ నరసింహ పట్టణంలోని పాత సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రి బస్టాండ్ రింగ్ సెంటర్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రారంభించేందుకు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. చలివేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణానికి చుట్టుప్రక్కల ఎన్నో గ్రామాలు ఉన్నాయని ప్రతి అవసర నిమిత్తం పట్టడానికి వస్తూపోతూ ఉంటారు కాబట్టి అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రజలకు అనుకూలంగా ఉండేందుకు వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసినామాని, ప్రజలకు చలివేంద్రాలు వలన ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కౌన్సిలర్స్ ప్రభాకర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, హకీమ్, దేవి శ్రీను,జగన్నాథం శ్రీను,విరివాడ అపర్ణ భూషణం,దూదిపాల రాంబాబు, కర్నాటి విజయ లక్ష్మి, నసీమ షరీఫ్,పర్స మానస రాము, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

- నాణ్యమైన విత్తనాల సరఫరాపై తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి
- జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం – 30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము మరియు కంది విత్తనాల సరఫరా.
- అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరం
- ఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రాబోయే వానకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ

మిగతా 2 లో...

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో బలమైన పునాది
- వైఫల్యాలను విజయాలకు మెట్లుగా మలచుకోవాలి
- రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం రాత్రి రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షిక దినోత్సవ

మిగతా 2 లో...

# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి,ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు.వానకాలం సీజన్ కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని,మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కెఎన్ ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ ఎం 118, ఎమ్ టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు.సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ,ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సులభంగా అందేలా సేవాభావంతో పాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు.అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల నియంత్రణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు,విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు,విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి




(మొదటి పేజీ తరువాయి...)

వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్ని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి ఆహ్వానించిన పాఠశాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించి, వారు ఉన్నత స్థాయికి చేరుకునేలా బలమైన పునాది వేయడం లక్ష్యమని అన్నారు.పిల్లలలో పఠన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది చురుకుగా పాల్గొనడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు.లక్ష్య సాధనలో కొన్నిసార్లు వైఫల్యాలు, అడ్డంకులు ఎదురవుతాయని, అయితే నిరుత్సాహపడకుండా తమ పొరపాట్లను గుర్తించి సవరించుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. వైఫల్యాలను విజయాలకు మెట్లుగా మలుచుకొని మరింత కృషి చేయాలని అన్నారు.విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కృషి చేయాలని,భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వార్షిక దినోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వారం నిర్వహణ సీఎస్ రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి...)



కోసం క్విజ్, చర్చ మరియు డ్రాయింగ్ వంటి పోటీలతో కూడిన ప్రతిభా ఉత్సవాన్ని నిర్వహించాలి సూచించారు. ఏప్రిల్ 22 న హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అధికారులు అంచనాలను సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొంది, వేసవి సెలవుల్లో పనుల అమలుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు.ఏప్రిల్ 23న విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు (పిటిఎంలు) నిర్వహించి, వాటిలో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలని తెలిపారు. ఏప్రిల్ 24న ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలియజేస్తూ, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాల వివరించారు. ఏప్రిల్ 25న విద్యార్థుల కోసం క్రీడలు,ఆటలు,కళలు,చేతిపనులుసంగీతం,డిజిటల్ అక్షరాస్యత, వ్యక్తిత్వ వికాసం వంటి కార్యకలాపాలను చేర్చి వేసవి శిబిరాలను నిర్వహించాలి తెలిపారు.ఏప్రిల్ 26న రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో బడీ బాటా కార్యక్రమాన్ని నిర్వహించాల వివరించారు.ప్రతి కార్యాచరణ అమలును నిశితంగా పర్యవేక్షించాలని, సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూసుకోవాలని, రోజువారీ నివేదికలను సమర్పించి, చివరకు ప్రభుత్వానికి ఒక సమగ్ర ఏకీకృత నివేదికను అందించాలని అధికారులకు కలెక్టర్లకు సూచించారు.ప్రజలకు మరింత చేరువ య్యేందుకు, పార ద ర్శక త ను పెంచేందుకు అన్ని కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను చురుకుగా భాగస్వాములను చేయాలని, ప్రభుత్వ ప్రధాన పథకాలు,సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం సంక్షేమశాఖ అధికారులు జ్యోతి,నవీన్ బాబు, విజయలక్ష్మి , హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన చైర్ పర్సన్ రెహానా కమల్



**సత్తుపల్లి ఏప్రిల్180(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ కొమ్మేపల్లిలో ఉండటంతో,పట్టణంలోని చెత్తను ఆ యార్డు లో తరలిస్తున్నారు. చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన రెహానా కమల్ శనివారం సాయంత్రం డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. చెత్త ఎక్కువగా ఉండటంతో జెసిబి సహాయంతో లెవెల్ చేయించి, ప్లాస్టిక్ ఎంత మేరకు వస్తుంది,రోజుకి ఎన్ని ట్రాక్టర్లు వస్తున్నాయి అని, రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఆదాయాన్ని పెంచాలని, ప్లాస్టిక్ ను వేరు చేయాలని, మున్సిపాలిటీ అభివృద్ధిలో నడవాలి అంటే ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, సిబ్బంది బాబురావు ఉన్నారు.

# కూసుమంచి మండలంలో జోరుగా అక్రమ రేషన్ బియ్యం దందా



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతుంది.కొదాడకు చెందిన ఓ అక్రమ రేషన్ బియ్యం డాన్ కూసు మంచి మండలంలో ఓ. గ్రామానికి చెందిన ఓ. వ్యక్తి తో రేషన్ దందా కొనసాగి స్తున్నాడు.గతంలో కూసుమంచి మండలం లో ఈ బియ్యం దందా చేస్తున్న ఓ. వ్యక్తి పై పిడి యాక్ట్ కేసు పెట్టడంతోచాలా కాలం పాటు ఈ దందా నడవలేదు.మళ్లి కొందరి వ్యక్తులకు ఆ డాన్ నియమించుకొనిఇంటింటికి తిరిగి బియ్యం కొనుగోలు చేసి..నమ్మదగిన వారి ఇంటి వద్ద స్టాక్ పెట్టి లారీల్లో బయట రాష్ట్రాలకు పంపుతున్నారు.కేంద్ర ప్రభుత్వం మూడు నెలల బియ్యం ఒక్కసారి ఇవ్వడంతో .అక్రమార్కులు.. ఈ బియ్యంను కొనుగోలు చేశారు..ప్రస్తుతం నిల్వ చేసిన బియ్యాన్ని అర్ధరాత్రి తెల్లవారుజామున లారీల్లోను.ఇతర వాహనాల్లో బయటకు పంపుతున్నారు.ఇప్పటికైన రెవిన్యూ, సివిల్ సప్లయి అధికారులు ..నిఘా పెట్టి ఈలాంటి వారిపై పిడి యాక్టు పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏన్కూర్ లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి...)

పాల్గొన్న కల్లూరు ఏఎస్పీ వసుంధర యాదవ్ ఐపీఎస్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలి అని ఆమె పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం చాలా ప్రమాదకరమని, దీని వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా ఇస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్ తో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పక కలిగి ఉండాలని, వాహనంపై ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

- **ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు**
- **అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా కలెక్టర్ అనుదీప్ గారు మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు.సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన,మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.

# పిల్లల ఆరోగ్యం కోసంమే పోషణ్ పక్వాడ

- సూపర్వైజర్ రాధమ్మ

**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని వెంకట్యా తండా అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ పిల్లలు, మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సమతుల్య ఆహారం,



తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పాలు, గుడ్లు, కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు. పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు. సమగ్ర పోషణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు హిమబిందు, అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి, గుగులోత్ సుజాత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త రాధా, మహిళలు జనయిత్రి, నిరోషా, రమ్య, స్వాతి, లావణ్య, అరుణ, పిల్లలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పోషకాహారంతో పిల్లల భవిష్యత్తు ఆనందదాయకంగా ఉంటుంది

- సిడిపిఓ దయామని



**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ స్థాయిలో శనివారం పోషణ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎన్ దయామణిహాజరైనారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూపోషణ పఖ్వాడ ఈ నెల 9వ తేదీ నుండి 23 వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల గురించి వివరించినారు .పిల్లలకు ప్రతిరోజు సరైన మంచి పోషకాహారం పెట్టినట్లయితే పిల్లలు వారి జీవితంలో ఆరోగ్యంగా ఆనందంగా శారీరకంగా మానసికంగా ఎదుగుదల బాగుంటుందని తెలియపరిచారు. ఉదాహరణగా మన పంట పొలానికి ప్రతిరోజు ఎలా నీళ్లు పెట్టి మంచిగా పంట పండిస్తామో అలానే మన పిల్లలకు కూడా మంచి పోషకాహారం పెట్టి వారి ఎదుగుదల మంచిగా ఉండేటట్లు చూడాలని తెలియపరిచారు. మనకు దొరికే చిరుధాన్యాలతో రకరకాల ఆహార పదార్థాలు తయారు చేసి పెట్టినట్లయితే పిల్లలకి మంచి పోషకాలు అంది వారి ఎదుగుదల మంచిగా ఉంటుంది,పిల్లలని పెంచడంలో తండ్రులకు కూడా బాధ్యత ఉందని వారి యొక్క బాధ్యత గురించి తెలియపరిచారు. గర్భిణీలు,బాలింతలు ప్రతిరోజు పెసలు , శనగలు, పల్లీలు బెల్లం ప్రతిరోజు మొలకలు తినడం వల్ల వారికి మంచి ఆరోగ్యం ఉంటుందని రక్తహీనత ఉండదని వారి పుట్టే బిడ్డ ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు నిర్వహించడం జరిగింది. బేబీ షో నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. గ్రామంలోని తల్లులు తయారుచేసిన వంటలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు వున్న ఆహార పదార్థాలుతయారు చేసినవారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. వార్డ్ మెంబర్ గాంధీ మాట్లాడుతూ అంగన్వాడీలో అందించే ప్రతి ఒక్క సేవ ప్రతి లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి మాలతి కుమారి,వార్డు (సభ్యులు ) మెంబర్లుగాంధీ , మహేష్, నాగేష్, ఘోలి , గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఆరోగ్య సిబ్బంది హెచ్ వి విజయలక్ష్మి, ఏఎన్ఎం, జిపిఓ సుమతి, స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్లుసరిత, సుజాత, ప్రేమలత ,హైమావతి ,కౌసల్య ,సరోజఆయాలు కవిత, లక్ష్మి ,కాంతి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

## మీ భద్రతే మా లక్ష్యం

- ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం బాటా సెంటర్ లో 'అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని,ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్,వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.




## వాహనదారులకు డ్రైవింగ్ పై అవగాహన

- వన్ టౌన్ సిఐ
- వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని,ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్,వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు.

## చల్ల చల్లగా.. చలివెంద్రం నీరు




**ఖమ్మం వైరా ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** వైరా పట్టణంలో ప్రజల దహర్తి తీర్చడానికి మున్సిపల్ అధికారులు ప్రధాన కుడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి ఎండలు మండిపోతుండడంతో ప్రజలు భానుడి తాపాన్ని తట్టుకోలేక చల్లని పానీయాలు, కొబ్బరి బొండాలు, పండ్ల రసాలు, నిమ్మ సోడాలు, కూల్డ్రింకులు ఇతర పానీయాలను సేవిస్తున్నారు మండుతున్న ఎండలతోపాటు పానీయాల రేట్లు కూడా పెరిగాయి. వివిధ గ్రామాల నుండి పనుల మీద వైరా వస్తున్నవారికి చల్లటి మంచినీళ్లు తాగాలంటే డబ్బులు పెట్టి కొనుక్కోవాల్సి వస్తుంది. మున్సిపల్ కమిషనర్ గురులింగం ప్రజలకు ప్ర యాణికులకు చల్లటి మట్టి కుండ నీళ్లు అందించడంతో, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి



**బోనకల్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి ) :** ఉరివేసుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బోనకల్ మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతుడు స్టేషన్ బోనకల్ కు చెందిన గొర్రెల కాపరి అయిన విజయకుమార్ కుమారుడు నల్లబొతుల కార్తికేయ (19) గా గుర్తించారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం శుక్రవారం రాత్రి కార్తికేయ తన స్నేహితులు ముంగి నాగరాజు, తాటి సైదులు ,అన్నమయ్య, కొమ్మినేని రాంబాబుల తో కలిసి మద్యం సేవించి రాత్రి 11:00 గంటల ప్రాంతంలో వారి వారి ఇళ్లకు వెళ్లిపోయారు. శనివారం తెల్లవారుజామున 3:00 గంటల సమయంలో వాళ్లు అద్దెకు తీసుకున్న రేకుల షెడ్డు లో కార్తికేయ ఉరి వేసుకున్నట్లు మృతుడి నాయనమ్మ పద్మ గమనించింది. ఆమె వెంటనే కేకలు వేయడంతో, అతని తండ్రి విజయకుమార్, తాత రామరాజు సంఘటనా స్థలానికి చేరుకుని ఉరి వేసుకొని వేలాడుతున్న కార్తికేయ మృతదేహాన్ని కిందకు దించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ జరిపారు. మరణానికి గల కచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కానందున, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద క్రైమ్ నెం. 68/2026 సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణానికి దారితీసిన కచ్చితమైన పరిస్థితులను తెలుసుకునేందుకు తదుపరి దర్యాప్తు సాగుతున్నట్లు బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన పోలీస్ అసోసియేషన్, అధికారులు,సిబ్బంది

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 1995 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఆకస్మికంగా బ్రెయిన్ కు స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పోలీస్ అసోసియేషన్, పోలీస్ అధికారులు, సిబ్బంది భౌతికకాయాన్ని సందర్శించి,నివాళులు అర్పించారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సేవలను స్మరించుకుంటూ ఎంతో నిబద్ధతతో, నిజాయితీగా సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని, సేవలు చిరస్మరణీయమని సహచరులు కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఉద్రిక్తత మధ్య మత్స్యకార సొసైటీ వివాదం





**• తుమ్మలకుంట చెరువును లూటీ**

**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:** మత్స్యకార సొసైటీ వ్యవహారం తీవ్ర వివాదంగా మారడంతో సింగరేణి మండల పరిధిలోని మేకల తండా పరిధిలోని తుమ్మలకుంట చేపల చెరువు ఉద్రిక్తంగా మారింది. దుబ్బ తండ గ్రామపంచాయతీ మేకల తండా గ్రా మంలో తుమ్మలకుంట మత్స్యకార సొ సైటీ వ్యవహారం శనివారం తీవ్ర వివాదంగా మారి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమ స్య మరింత ముదురడంతో గ్రామస్తుల మధ్య వాగ్వాదాలు చోటుచేసు కుంటున్నాయి. 2011 సంవత్సరం నుండి కొన సాగుతున్న ఈ మత్స్యకార సొసైటీ కార్యకలాపాలపై ప్రస్తుతం అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సొంత పట్టా భూములు దేవదాయ భూములపై సొసైటీ ఏర్పాటు ఎలా జరిగిందని సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తప్పిదంతోనే సొసైటీ ఏర్పడడం జరిగిందని సంబంధిత అధికారులపై కేసులు అయినట్లు తెలుస్తుంది.ఇదిలా ఉండగా, తుమ్మల కుంట చెరువులో గ్రామస్తులు దూరి చేపల వేట చేపట్టడంతో సొసైటీకి లక్షల్లో నష్టం వాటిల్లిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సొసైటీ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ సామినేని



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కార్యదీక్షకు నిజమైన ప్రతిరూపంగా, ప్రజా సంక్షేమం, అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ఖమ్మం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపిన కృషివలయుడు, నిరాడంబరుడుఅజయ్ అన్నా అంటే ఒక భరోసాగా నిలిచే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా యువజన విభాగం నాయకులు ఉదయ్ సామినేని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ సామినేని మాట్లాడుతూ యువతకు ఐకాన్ గా, పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పువ్వాడ అజయ్ అన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అజయ్ అన్న పుట్టినరోజు వేడుకలను నిర్వహించాలని యువతకు ఉదయ్ పిలుపునిచ్చారు.

## వేంసూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వాహనదారులకు కౌన్సిలింగ్



**వేంసూరు ఏప్రిల్ 18ప్రజాజ్యోతి** వేంసూర్ ఎస్సై కవిత ఆధ్వర్యంలో శనివారం వేంసూర్ సెంటర్‌లో 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో వేంసూర్ పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ కౌన్సిలింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు.

## చరవాణిలతో అంగన్వాడి సేవలు

**• ఐ సి డి ఎస్ సి డి పి ఓ నిర్మల జ్యోతి**





**కల్లూరు ఏప్రిల్18(ప్రజా జ్యోతి)**చరవాణి లతో లబ్ధిదారులకు అంగన్వాడి సేవలు అందించనున్నట్లు సిడిపిఓ నిర్మలా జ్యోతి అన్నారు. కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్లను అందించిన అనంతరం నిర్మలా జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారుల నమోదు నుంచి గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులకు అందించే సేవలను సెల్ ఫోన్ లలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. టెక్నాలజీకి అనుకూలంగా అంగన్వాడీ టీచర్లు కేంద్రం పరిధిలో ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ రూపొందించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల యాప్ లో నమోదు చేసి అప్లోడ్ చే యనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల అవసరమైన రిపోర్టులను, సమాచారాన్ని త్వరితగతిన సెక్టార్ సూపర్వైజర్ నుంచి సేకరించి ప్రాజెక్టు రిపోర్టులను తయారుచేసి ఉన్నతాధికారులకు సెండ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ రత్తమ్మ, సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత, భవాని, అనురాధ,వెంకటమ్మ, రత్నకుమారి, సత్యవతి, రోజా,రాజ్యలక్ష్మి, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 42వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని,అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో,తమ డివిజన్‌లోని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,లబ్ధిదారులు మరియు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులను అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ప్రభుత్వానికి, ఈ కార్యక్రమంలో ప్రత్యేక చొరవ చూపిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## త్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని వాహన దారులకు టౌన్ ఏసిపి కౌన్సిలింగ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ..రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు.అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని,వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్సై పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

**• వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు**



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని, పక్షంలో ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారంటీ లను రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీలు వారి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి మరోవైపు కార్పొరేట్ శక్తులకు సంపదని కట్టబెడుతున్నాయి. పోరాడి సాధించుకున్న మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షించుకోవాలని వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలు చేసిన వాగ్దానం అమలు చేయాలని కోరుతూ ఏప్రిల్ 21వ తేదీన మండల కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నంద ప్రసాద్, కె.వి.రెడ్డి , సంఘం మండల కార్యదర్శి చిట్టూరి వెంకన్న ,నాయకులు రెడ్డి మల్ల వెంకటయ్య, జీవాజి శీను, కర్ణ బాబు, వెంగళరావు, హరిలాల్ ,ఎస్.కె బాబు ,ప్రసాద్, ఇరుగు వెంకన్న కాశిమళ్ళ జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు
- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల నిర్వహణ
- జూన్ 2లోగా 100% రైతు నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలి
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సంక్షేమ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు,ఆశ్రమ పాఠశాలలు,షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల అభివృద్ధి కోసం క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు.అలాగే వసతి గృహాలలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులు, విద్యా ప్రమాణాలపై చర్చించాలని తెలిపారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడి బాట కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో వారు రోజువారీగా కార్యక్రమాలలో పాల్గొని పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 82 శాతం పూర్తయ్యిందని, రాష్ట్రంలో రెండవ స్థానంలో కొనసాగుతున్నామని,జూన్ 2వ తేదీలోగా 100 శాతం నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ వారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం,సంక్షేమశాఖ అధికారులు విజేత,జ్యోతి, నవీన్ బాబు,విజయలక్షి ,హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి



**కారేపల్లి, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి:** ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో కారేపల్లి పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎస్సై గోపి తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి క్రాస్ రోడ్డులో 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్ వంటి ట్రాఫిక్ నియమాలను పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడిపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు

- - నివాళులు అర్పించిన వారి కుమారుడు పైడిపల్లి కిషోర్ కుమార్
- - మాలపల్లి స్థూపం వద్ద నివాళులు
- - పైడిపల్లి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు పిలుపు



**బోనకల్, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కలకోట గ్రామ ప్రముఖ సామాజిక సేవకుడు పైడిపల్లి వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలు శనివారం కలకోట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి కుమారుడు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తన తండ్రి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారితోపాటు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మహిళలు, యువకులు, వృద్ధులు కలిసి పాల్గొని పైడిపల్లి వెంకటేశ్వరరావు సేవలను స్మరించుకున్నారు. ప్రాంగణం నిండా ఆయన చిత్రపటాలతో, పూల అలంకరణలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ… "పైడిపల్లి వెంకటేశ్వరరావు గ్రామ అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడనీ, ఆయన ఆశయాలను కొనసాగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇతర నాయకులు మాట్లాడుతూ.. ఆయన చేసిన సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. పలువురు ప్రసంగిస్తూ పైడిపల్లి వెంకటేశ్వరరావు సామాజిక న్యాయం, సేవాభావం, ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసిన నాయకుడని గుర్తు చేశారు. గ్రామంలో విద్య, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన స్మారకార్థం వద్ద ప్రత్యేక సభ నిర్వహించి జీవిత విశేషాలను, సేవలను వివరించారు. కార్యక్రమం ముగింపులో అన్నదానం నిర్వహించి హాజరైన వారికి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు, మహిళా సంఘ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులకు రోడ్డు భద్రతపై సీఐ ఉస్మాన్ షరీఫ్ అవగాహన కార్యక్రమం

- బాధ్యతగా వ్యవహరిద్దాం.. రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సీఐలు, ఎస్సైలు వాహనదారులకు, కౌన్సెలింగ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. రఘునాధపాలెం మండలం పరిధిలోని శనివారం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన. రోడ్డు భద్రతపై వాహనదారులకు కౌన్సిలింగ్ అవగాహన ఇస్తూ వారిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని సీఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు. 'అరైవ్ అలైవ్' వంటి కార్యక్రమాల ద్వారా ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని పోలీసులు సూచిస్తు,రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, నియమాలను పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని సీఐ ఉస్మాన్ షరీఫ్, ఎస్సై నరేష్ వాహనదారులకు పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ డి.యం గురజాల



**సత్తుపల్లి ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు మజ్జిగ కంపెనీని శనివారం డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అని, వేసవిలో ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సంస్థ ఉద్యోగులందరికీ మజ్జిగ పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. వేసవి మొత్తం ప్రతిరోజు ఉదయం 11 గంటలకల్లా ఉద్యోగులకు పంపిణీ చేసేందుకు మజ్జిగ సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,వడదెబ్బ నుండి ఉపశమనం పొందాలని డిపో మేనేజర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి,వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, టి ఐ త్రీ జాకబ్, కాంతారావు, ఏ డి సి లు విజయ్ కుమార్, వెంకటయ్య, రమేష్,సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల ఉప సర్పంచుల కమిటీ ఏకగ్రీవం

- అధ్యక్షుడుగా రాయల శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొత్తపల్లి పద్మ ఏకగ్రీవం

**ముదిగొండ ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి )** మండల కేంద్రమైన ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉప సర్పంచ్ల సమావేశం ఏర్పాటు చేసుకోగా, ఈ సమావేశంలో మండలంలో గల 25 గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు పాల్గొని నూతన ఉపసర్పంచుల కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా రాయల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్తపల్లి పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అధ్యక్ష , కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు పాల్గొని ఈ సమావేశాన్ని, కమిటీ నిర్మాణాన్ని విజయవంతం చేశారు.

